ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.06.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీ లో పాసింగ్ అవుట్ పరేడ్‌ను సమీక్షిస్తారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుండి 3 రోజుల పాటు స్లోవాక్ రిపబ్లిక్‌లో పర్యటిస్తారు.
3. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రెండు రోజుల హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ రోజు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరుగుతున్న కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ లో ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు.
4. ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ విభాగంగలో ఈరోజు సిడ్నీలో జరిగే సెమీఫైనల్స్ మ్యాచ్‌లో భారత్ క్రీడాకారిణి పి.వి. సింధు, జపాన్ క్రీడాకారిణి అకానె యామగుచితో తలపడుతారు.

--------------------------------

**DEHRADUN PRESIDENT VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీ లో పాసింగ్ అవుట్ పరేడ్‌ను సమీక్షిస్తారు. ఈ ఏడాది జరగే పాసింగ్ అవుట్ పరేడ్ లో తొలిసారిగా మహిళా క్యాడెట్లు తమ పురుష సహచరులతో కలిసి పరేడ్‌లో అడుగులు వేయనున్నారు. ఈ వేడుకలో 500 మందికి పైగా భారత సైన్యంలో అధికారులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇండియన్ మిలిటరీ అకాడమీ పాసింగ్ అవుట్ పరేడ్ అనేది కేవలం ఒక సైనిక సంప్రదాయం మాత్రమే కాదు, దేశ సేవకు అంకితమైన యువ అధికారుల సరికొత్త ప్రయాణానికి నాంది.

**NSD**

------------------------

## PM-SLOVAK REPUBLIC VISIT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుండి 3 రోజుల పాటు స్లోవాక్ రిపబ్లిక్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో ప్రధానమంత్రి మోదీ స్లోవాక్ ప్రధాని ఫికోతో పరస్పర సహకారంపై చర్చిస్తారు. అలాగే అధ్యక్షుడు పెల్లెగ్రినిని కలుస్తారు. గత ఏడాది కాలంగా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతోంది. 2024లో 1 బిలియన్ డాలర్లు దాటిన వాణిజ్యం, గతేడాది 1.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ పర్యటన యూరోపియన్ యూనియన్ సభ్యదేశాలతో సహకారాన్ని బలోపేతం చేయడంలో భారత్ నిబద్ధతను సూచిస్తుంది.

**NSD**

**--------------------------**

**కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రెండు రోజుల హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ రోజు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరుగుతున్న కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐఏఎఫ్ క్యాడెట్లతో పాటు ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్, వియత్నాం దేశాలకు చెందిన ఆఫీసర్లకు 'వింగ్స్' ప్రదానం చేస్తారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుండి ఉత్తీర్ణత సాధించిన మొదటి బ్యాచ్ మహిళా క్యాడెట్లు ఈ పరేడ్ ద్వారా వైమానిక దళంలో చేరడం ఒక చారిత్రాత్మక మైలురాయి.

**NSD**

**--------------------------**

## RAJNATH- WEAPON SYSTEM

దేశ భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో పర్యటిస్తున్న మంత్రి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ కాంప్లెక్స్ లో భాగమైన డిఆర్‌డిఓకు చెందిన రక్షణ పరిశోధన, అభివృద్ధి ల్యాబొరేటరీలో అడ్వాన్స్‌డ్ వెపన్ సిస్టమ్ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆకాశ్, బ్రహ్మోస్ వంటి డిఆర్‌డిఓ అభివృద్ధి చేసిన క్షిపణి వ్యవస్థలు ప్రపంచ రక్షణ సాంకేతిక రంగంలో పోటీపడేలా మన దేశ సామర్థ్యాన్ని నిరూపించాయని అన్నారు.

ఆపరేషన్ సింధూర్ సమయంలో స్వదేశీ క్షిపణి వ్యవస్థల ప్రదర్శన.. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి వ్యవస్థకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు

వేగంగా మారుతున్న యుద్ధ తంత్రాలు, ప్రపంచ అనిశ్చితుల మధ్య జాతీయ భద్రతా ప్రయోజనాలను కాపాడుకోవడానికి ముందస్తు రక్షణ సామర్థ్యాలను కలిగి ఉండటం చాలా ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలను అత్యాధునిక వ్యవస్థలతో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం, డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సరికొత్త రక్షణ సాంకేతికతలు, అధునాతన ఆయుధ వ్యవస్థలు, స్వదేశీ క్షిపణి ప్లాట్‌ఫారమ్‌లను ప్రదర్శించే సాంకేతిక ప్రదర్శనను రక్షణ మంత్రి సందర్శించారు.

రెండు రోజుల హైదరాబాద్ పర్యటనలో భాగంగా, సికింద్రాబాద్‌లో జరిగిన 'ప్రబుద్ధ వర్గ సమ్మేళన్'లో రక్షణ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధానమంత్రి 12 ఏళ్ల సుపరిపాలన వల్ల అంతర్జాతీయ వేదికలపై నేడు భారతదేశ గౌరవం అసాధారణంగా పెరిగిందని అన్నారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్

**NSD**

---------------------------

**JAISHANKAR-US SECY**

అమెరికా నావికాదళం జరిపిన దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించడంపై విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ యూఎస్ స్టేట్ సెక్రటరీ మార్కో రూబియోతో మాట్లాడి నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రాణాంతక చర్యలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని జైశంకర్ 'X' వేదికగా పేర్కొన్నారు. ఒమన్ తీరంలో పలావ్ జెండాతో వెళ్తున్న 'ఎంటి సెట్టిబెల్లో' అనే ట్యాంకర్ ఇంధన నౌకపై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయులు మరణించిన విషయం తెలిసిందే...

ఈ నౌకలో మొత్తం 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా, వారిలో 21 మందిని రక్షించారు. ఈ ఘటనపై న్యూఢిల్లీలోని యూఎస్ చార్జ్ డి అఫైర్స్ ను పిలిపించి వివరణ కోరింది. కమర్షియల్ నౌకలపై దాడులు అంతర్జాతీయ సముద్ర వాణిజ్య భద్రతను, దెబ్బతీస్తాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. భారతీయ సిబ్బంది ఉన్న వాణిజ్య నౌకలపై దాడులను వెంటనే నిలిపివేయాలని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గతంలోనే డిమాండ్ చేశారు.

**NSD**

**-------------------------**

**VAISHNAW-RAILWAYS**

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ నియామక ప్రక్రియపై రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మరింత పారదర్శకమైన, ఖచ్చితమైన, సాంకేతిక ఆధారిత వ్యవస్థ అవసరం అని అన్నారు. డిపార్ట్‌మెంటల్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత టెస్ట్ మోడ్‌లోకి మార్చడంలో సాధించిన పురోగతిని సమీక్షించిన ఆయన, నియామకాలను మరింత వేగంగా, సమర్థవంతంగా, అభ్యర్థులకు సులభతరంగా మార్చడానికి మరిన్ని టాబ్లెట్ ఆధారిత పరీక్షలను ప్రవేశపెట్టాలని సూచించారు.

కాగా, భారతీయ రైల్వేలు ఆరు ప్రధాన విభాగాలలో 47 వేలకు పైగా ఖాళీలకు గాను, 2025-26 ఆర్థిక సంవత్సరంలో నియామక ప్రక్రియలను పూర్తి చేసి, 43 వేల మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

**-------------------------**

**NAIDU-AIR INDIA ONE YEAR**

ఎయిర్ ఇండియా ఫ్లైట్ AI-171 ప్రమాద కేసు విచారణ జాతీయ, అంతర్జాతీయ నిబంధనల ప్రకారం కొనసాగుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత ఏడాది అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ

విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే జరిగిన ఈ ఘోర విమాన ప్రమాదానికి నిన్నటితో ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం ప్రకటించారు. ప్రమాదానికి గల కారణాలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా గుర్తించి, విమానయాన భద్రతను మరింత పటిష్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి హామీ ఇచ్చారు.

మరోవైపు, అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఈ విమాన ప్రమాదంపై స్వతంత్ర, నిష్పాక్షిక ఆధారాలతో కూడిన విచారణ జరపడానికి తాము కట్టుబడి ఉన్నామని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తెలిపింది. అన్ని రకాల దర్యాప్తు ప్రక్రియలు, అవసరమైన అంతర్జాతీయ సమీక్షలు పూర్తయిన తర్వాతే తుది నివేదికను విడుదల చేస్తామని స్పష్టం చేసింది.

**NSD**

--------------------------

**NEET- REVIEW MEETING**

నీట్ పునఃపరీక్ష సన్నద్ధతపై క్యాబినెట్ సెక్రటరీ డాక్టర్ టి. వి. సోమనాథన్.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, సంబంధిత భాగస్వాములందరి మధ్య సరైన సమన్వయం ద్వారా పునఃపరీక్షను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. నీట్ పునఃపరీక్షను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగాలు ఒకరితో ఒకరు కలిసికట్టుగా పనిచేస్తున్నాయని సోమనాథన్ తెలిపారు.

**NSD**

--------------------------

**INDIA BANGLADESH - CONFERENCE**

భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో శాంతి, సామరస్యం, స్థిరత్వాన్ని కాపాడేందుకు ఇరు దేశాలు తమ నిబద్ధతను చాటాయి. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ మధ్య 57వ డైరెక్టర్ జనరల్ స్థాయి సరిహద్దు సమన్వయ సదస్సు ఈ నెల 8 నుండి 11 వరకు న్యూఢిల్లీలోని

BSF ప్రధాన కార్యాలయంలో జరిగింది. ప్రస్తుత సరిహద్దు పరిస్థితిని సమీక్షించడానికి, సరిహద్దు భద్రత-నిర్వహణకు సంబంధించిన పరస్పర అంశాలపై చర్చించడానికి ఈ సదస్సు ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది.

ఈ నిర్ణయాలు ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడంతో పాటు సమర్థవంతమైన సరిహద్దు నిర్వహణకు, ఇరు దేశాల స్నేహసంబంధాలకు దోహదపడతాయని ఇరు బృందాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. తదుపరి డీజీ స్థాయి సదస్సును నవంబర్ 2026లో ఢాకాలో నిర్వహించాలని ప్రతిపాదించారు.

**NSD**

**--------------------------**

**EVE IMD-WEATHER**

అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది., బిహార్, కేరళ, మాహే, ఒడిశా, పశ్చిమ బెంగాల్ లోని పలు ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు పశ్చిమ బెంగాల్, బిహార్‌లోని మరికొన్ని ప్రాంతాలు, అలాగే ఒడిశా, జార్ఖండ్ లోని కొన్ని ప్రాంతాలకు మరింత విస్తరించాయని వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, కొంకణ్, గోవా ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని IMD పేర్కొంది.

**NSD**

**--------------------------**

**BADMINTON- AUSTRALIA OPEN**

ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ విభాగంలో ఈరోజు సిడ్నీలో జరిగే సెమీఫైనల్స్ మ్యాచ్‌లో భారత్ క్రీడాకారిణి పి.వి. సింధు, జపాన్ క్రీడాకారిణి అకానె యామగుచితో తలపడుతారు. క్వార్టర్ ఫైనల్స్ లో పి.వి. సింధు 27 నిమిషాల వ్యవధిలోనే ప్రత్యర్థి చెన్ సు యు పై 21-6, 21-9 తేడాతో విజయం సాధించి, సెమీఫైనల్స్ కు

చేరుకున్నారు. మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో జపాన్‌కు చెందిన యామగుచి, భారత్ కు చెందిన తన్వి శర్మను 21-14, 21-14 తేడాతో ఓడించి, పి.వి. సింధుతో సెమీఫైనల్ పోరుకు సిద్ధమయ్యారు.

**NSD**

**------------------------**

**SJ::SUMIT** **MP-I**
**13/06/2026**
**VAISHNAW-RAILWAYS**

Railways Minister Ashwini Vaishnaw held a high-level review meeting with senior officials of Indian Railways on the Railway Recruitment Board (RRB) recruitment process. During the meeting, yesterday Mr Vaishnaw emphasized the need for a more transparent, accurate and technology-driven system. He also reviewed the progress made in shifting departmental examinations to Computer Based Test mode and said that more tablet-based examinations should be introduced to make recruitment faster, efficient and user-friendly. During the meeting, Mr Vaishnaw noted that the annual recruitment calendar, coupled with quarterly notifications of vacancies, has been well received by candidates. He said that the calendar-based recruitment framework has enabled aspirants to plan their preparation more effectively. Emphasizing the need for continuous improvement, Mr Vaishnaw stated that the Railway recruitment system must keep evolving through the use of technology, faster processes and greater accountability. The minister also directed RRB to strengthen communication with candidates and stakeholders. He said that misinformation must be countered promptly with correct information. Railways Ministry in a statement shared that Indian Railways has recruited over 43 thousand candidates in Fiscal Year 2025-26 through completed recruitment cycles covering over 47 thousand vacancies across six major categories.

**CB/SAUMYA/0520 HRS**

**SJ::SUMIT MP-I**
**13/06/2026**
**NEET- REVIEW MEETING**

Cabinet Secretary, Dr. T. V. Somanathan has reviewed the preparedness for the NEET re-examination in a meeting with the Director General, National Testing Agency (NTA), Abhishek Singh. During the review, the Cabinet Secretary emphasized the need for ensuring a smooth, transparent and secure conduct of the re-examination through close coordination among all concerned stakeholders. Mr Somanathan said that the Central Government, State Governments and District administration are working together in close coordination to ensure smooth conduct of the NEET re-examination. He added that the full might and weight of the law will fall on any person trying in any manner to distort, disrupt or tamper with the integrity or smooth conduct of the re-examination. Earlier this month, Mr Somanathan reviewed the arrangements with the Secretaries of the Central Government and relevant agencies.

The Ministry of Information and Broadcasting said that these meetings are aimed at ensuring effective coordination, strengthening preparedness and maintaining the integrity and credibility of the NEET re-examination process. The NEET re-examination is scheduled to be held on the 21st of this month.

**<><>CB/SAMARTH/ARZOO/SUPARNA/1851 HRS**

**SJ::SUMIT MP-I**
**13/06/2026**
**DEHRADUN PRESIDENT VISIT**

President Droupadi Murmu will review the Passing Out Parade at the Indian Military Academy, Dehradun today. This year's Passing Out Parade is set to be historic, as for the first time, women cadets will march alongside their male counterparts. In this grand ceremony, more than 500 Gentleman and Lady Cadets will take the Final Step and be commissioned as officers in the Indian Army. The Passing Out Parade of the Indian Military Academy is not merely a military tradition but also marks the beginning of a new journey for young officers dedicated to serving the nation.

**<><>CB/Sakshi Singh, Dehradun, MAIL, 0518 HRS.**

**SJ::SUMIT** **MP-I**
**13/06/2026**
**NAIDU-AIR INDIA ONE YEAR**

Civil Aviation Minister Ram Mohan Naidu has said that the investigation in the Air India Flight AI-171 accident case continues with diligence and professionalism in accordance with established national and international procedures. In a social media post, Mr Naidu conveyed condolences to the families of those who lost their lives in the tragic plane crash that occurred last year. To marks one year yesterday,  since the tragic accident, which occurred shortly after take-off from Sardar Vallabhbhai Patel International Airport, Ahmedabad last year The Minister assured that the Government remains committed to a thorough and objective determination of the causes of the accident and to further enhancing aviation safety.

Meanwhile, Aircraft Accident Investigation Bureau (AAIB) has said that it remains committed to conducting a thorough, independent, objective and evidence-based investigation into the accident involving Air India Flight AI-171 which was operating from Ahmedabad to London. The AAIB has issued interim statement on the progress of investigation saying that the Final Report will be released upon completion of all investigative activities and the requisite international review.

**<><>CB/AKSHIT/RISHU/0516 HRS**

**SJ** **MP-1**
**13/06/2026**
**INDIA BANGLADESH - CONFERENCE**

India and Bangladesh have reaffirmed their commitment to maintaining peace, tranquility and stability along the India-Bangladesh border. The 57th Director General Level Border Coordination Conference between the Border Security Force and Border Guard Bangladesh was held at BSF Headquarters in New Delhi from 8th to 11th June. The conference provided an important platform to review the prevailing border situation and discuss issues of mutual concern relating to border security and border management. During the conference, they agreed to further strengthen coordinated patrols, enhance vigil, improve real-time information sharing

and intensify joint efforts against trans-border criminal networks. The Indian delegation led by Director General BSF Praveen Kumar and the Bangladesh delegation led by Director General Major General Mohammad Ashrafuzzaman Siddiqui. With the signing of the Joint Record of Discussions, both delegations expressed confidence that the decisions and understandings reached will further enhance bilateral cooperation and contribute significantly towards effective border management and the friendly relations between India and Bangladesh. The next DG Level Conference is proposed to be held in Dhaka at a mutually convenient time in November 2026.

**<><>CB/DIPENDRA/0513**

**SJ** **MP-1**

**13/06/2026**

**RAJNATH- WEAPON SYSTEM**

Defence Minister Rajnath Singh asserted that the exceptional performance of indigenous missile systems during Operation Sindoor is a testimony to the growing strength of India's defence research and development ecosystem. Inaugurating the Advanced Weapon System Complex at the Defence Research and Development Organisation's (DRDO) Defence Research and Development Laboratory (DRDL), part of the Dr APJ Abdul Kalam Missile Complex, in Hyderabad, the Defence Minister said that systems developed by DRDO, such as Akash and BrahMos, have demonstrated India's capability to compete in the global defence technology ecosystem. Mr Singh emphasised that strength is essential for peace and that self-reliance is the most reliable foundation for that strength. Highlighting the crucial role played by air defence during Operation Sindoor, he said that when aerial threats loomed over the country's borders, India's air defence system effectively thwarted the enemy's intentions.

The Defence Minister also underscored the importance of possessing resilience and deterrence capabilities to safeguard national security interests in the face of the rapidly evolving nature of warfare and global uncertainties. He stressed the need to equip the armed forces with state-of-the-art systems to meet future challenges.

The Defence Minister also visited a technical exhibition showcasing cutting-edge defence technologies, advanced weapon systems, and

indigenous missile platforms developed by DRDO.

**<><> CB/Anand/0439HRS**

**SJ** **MP-II**

**13.06.2026**

**PM-SLOVAK REPUBLIC VISIT**

Prime Minister Narendra Modi will visit Slovak Republic from 14 to 16th June. More from our Correspondent Smithy M Palluruthy from Bratislava...

**(V/C-SMITHY M PALLURUTHY)**

***The Slovak capital, Bratislava, is all set for the maiden visit of the Indian Prime Minister. Prime Minister Narendra Modi will hold talks with Slovak Prime Minister Fico during the visit and explore new avenues of cooperation. The Prime Minister will also meet President Pellegrini during the visit. The Prime Minister's state visit assumes greater significance in view of the continuous increase in bilateral trade, which crossed USD 1 billion in 2024 and reached USD 1.8 billion last year. The visit will further reinforce India's commitment to strengthening cooperation with European Union member states. Smithy M Palluruthy, Akashvani News, From Bratislava in Slovak Republic.***

**<><><>SMITHY M PALLURUTHY/BRATISLAVA/MAIL/0427 HRS**

**PARAS** **EP-I** **12-06-2026**

**EVE IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued orange colour warning for heavy to very heavy rainfall over Assam and Meghalaya tomorrow. Heavy Rainfall is also expected over other parts of North East India, Bihar, Kerala, Mahe, Odisha, and Sub Himalayan West Bengal tomorrow. The Met Department said that the Southwest Monsoon has further advanced into entire northwest Bay of Bengal, some more parts of West Bengal, Bihar, and some parts of Odisha and Jharkhand today.

IMD also predicted thunderstorm accompanied by lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Uttarakhand, Uttar

Pradesh, Konkan and Goa tomorrow. Similar weather conditions are expected over Andaman and Nicobar Islands, Jammu-Kashmir, Tamil Nadu, Puducherry, Karaikal, and Chhattisgarh during the next two days. Meanwhile thundersquall conditions are expected over Rajasthan, Jharkhand, and Madhya Pradesh tomorrow.

For Delhi, IMD has predicted a partly cloudy sky tomorrow. According to the Weather Agency, the maximum temperature will be around 36 to 38 degrees Celsius in the national capital while the minimum temperature will hover around 22 to 24 degrees Celsius tomorrow.

**<><>SAKLEN/SAMARTH/2015 HRS**

**SJ MP-I 13/06/2026**

**JAISHANKAR-US SECY**

External Affairs Minister Dr. S. Jaishankar spoke to US Secretary of State Marco Rubio and lodged a strong protest over the attacks by the U.S. Navy in the Gulf that killed three Indian mariners. In a post on X, Dr. Jaishankar said such lethal actions against commercial shipping are not justified. The conversation comes days after three Indian crew members were killed in a US strike on the Palau-flagged tanker MT Settebello off the coast of Oman, triggering a sharp response from New Delhi.

The vessel had 24 Indian crew members on board, of whom 21 were rescued, while the three missing sailors were later confirmed dead. Following the incident, India lodged a strong protest with Washington and summoned the US charg d'affaires in New Delhi. The Ministry of External Affairs said it had conveyed its deep concern over the use of lethal force against civilian shipping and stressed that attacks on commercial vessels undermine the safety, security and stability of international maritime commerce. MEA spokesperson Randhir Jaiswal had earlier said that attacks on merchant vessels carrying Indian crew members must cease immediately. He also called for dialogue and diplomacy to ensure an early return to peace and stability in the region.

**NET/MEA/0446 HRS**

**SJ MP-II 13/06/2026**

**BADMINTON- AUSTRALIA OPEN**

In Badminton, India's PV Sindhu will face world champion Akane Yamaguchi of Japan in the women's singles semi-finals of the Australian Open in Sydney today. The third-seeded Indian booked her place in the last four with a commanding 21-6, 21-9 victory over Chen Su Yu in just 27 minutes in the quarter-finals. In another quarter-final, Yamaguchi defeated India's Tanvi Sharma 21-14, 21-14 to set up the semi-final clash against Sindhu.

**<><><>CB/NET/0456/ HRS**